సూర్య
తెలుగు దినపత్రిక
గురువారం 25 జనవరి 2024
పేజీలు 8
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు

# మాస్టర్ ప్రణాళికతో రూ.1000 కోట్లతో
# రూరల్ అభివృద్ధి- ఎంపీ ఆదాల

-వావిలేటుపాడులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన
-రూ.5 కోట్లతో 12వ డివిజన్ అభివృద్ధి
-ఎస్టీ కాలనీలో సిమెంట్ రోడ్లు, సైడ్ డ్రైన్స్ నిర్మాణా పనులకు ఎంపీ శంకుస్థాపన
-నగర మేయర్ పొట్లూరు స్రవంతి ఆధ్వర్యంలో కార్యక్రమం
-ఆదాలకు ఘన స్వాగతం పలికిన స్థానిక వైఎస్ఆర్సిపి శ్రేణులు



**నెల్లూరు,మేజర్‌న్యూస్:** నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 12వ మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్లో బుధవారం నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, రూరల్ ఇన్చార్జి ఆదాల ప్రభాకర్ రెడ్డి పలు అభివృద్ధి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. రానున్న ఐదేళ్ల కాలంలో 1000 కోట్ల రూపాయల నిధులతో నెల్లూరు రూరల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు తగిన

మిగతా 2లో

## సీఎం జగనన్నకు స్వాగతం పలికిన ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ఎన్ డి సి సి బి చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి.



2లో...



## రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా భద్రతా చర్యలు

### జిల్లా కలెక్టర్ హరి నారాయణన్



**నెల్లూరు కలెక్టరేట్ ( మేజర్ న్యూస్)**రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా అవసరమైన రోడ్డు భద్రత చర్యలు సకాలంలో చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎం. హరి నారాయణన్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో రోడ్డు భద్రత కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. తొలుత రోడ్డు ప్రమాదాల

మిగతా 2లో

## నెల్లూరు నగరంలో రా కదలి రా సభ



### సభ ప్రభంజనం లా జరగబోతుంది

### - సోమిరెడ్డి, అజీజ్

తెలుగుదేశం పార్టీ చేపట్టిన రా కదలి రా బహిరంగ సభ నెల్లూరు నగరంలోని శ్రీ వేణుగోపాలస్వామి కళాశాల మైదానంలో ఈనెల 28న ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, టీడీపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి లు మైదానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ28వ తేదీన ఉదయం 10 గంటలకు రా కదలి రా సభ ప్రారంభమవుతుందని, ఇప్పటివరకు జరిగిన చంద్రబాబు సభలు ఒక ప్రభంజనంలా జరిగాయని తెలిపారు. చంద్రబాబు సభలకు ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొంటున్నారని, వైసిపి వారిలా సభలకు వాలంటీర్లను సచివాలయ సిబ్బందిని పొదుపు మహిళలను తీసుకురాలేదని, ఆఖరికి పింఛన్దారులకు కూడా సభలకు వస్తేనే పింఛన్లు ఇస్తామని బెదిరిస్తున్నారని అన్నారురాబోవు రోజుల్లో చంద్రబాబు పవన్ కళ్యాణ్ కలిసి బహిరంగ సభలు నిర్వహిస్తారని అవి ఇంకా అద్భుతంగా ఉండబోతున్నాయని తెలిపారు. అనంతరం అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ

మిగతా 2లో

ఉత్తరక్రియలు



జననం : 21.02.1973
మరణం : 05.01.2024

స్వర్గీయ శ్రీమతి సోమా రాజరాజేశ్వరి గారు

మా ఇంటి దీపం, మాకు అందరికి ప్రేమాభిమానాలు పంచి పెట్టిన అనురాగమూర్తి
ఎల్లవేళల చిరునవ్వులతో ఆప్యాయతలు కురిపించిన అభిమానవతి

శ్రీమతి సోమా రాజరాజేశ్వరి గారు

తేది 05.01.2024 న శుక్రవారం అకాలమరణం పొందడాన్ని జీర్ణించుకోలేక శోకతప్త హృదయాలతో అశృనయనాలతో ఘన నివాళి అర్పిస్తున్నాము. నీవు లేని లోటు తీర్చలేనిది, నీ అభిమానం మరువలేనిది, నీ జ్ఞాపకాలు తలుచుకుంటూ...

భర్త : సోమా నాగేంద్రప్రసాద్
కుమారుడు : సోమా అహ్లాద్
అత్త : సోమా రమణమ్మ

బావ - అక్క : సోమా వెంకటసుబ్బయ్య - రాధ
కుమారుడు - కోడలు : సోమా భానుకృష్ణ చైతన్య -కీర్తి
అల్లుడు - కుమార్తె : యాదగిరి ప్రభాకరరావు - హిమబిందు
మనుమళ్ళు : యాదగిరి అద్వైత్, యాదగిరి రుద్విక్
అల్లుడు - కుమార్తె : వై రాజేష్ - జయసింధు
మనుమడు : ఆర్.హస్విక్

బావ : సోమా రఘురామయ్య
అన్న - వదిన : మందపల్లి పెంచల కృష్ణయ్య - సుగుణమ్మ
అల్లుడు - కుమార్తె : మందపల్లి ఉదయకుమార్ - మందపల్లి లక్ష్మి
మనుమరాలు : మందపల్లి రూహిక అల్లుడు : మందపల్లి శరణ్య తేజ
అన్న - మరదలు : ఆది మాలకొండయ్య - బుజ్జమ్మ
కోడలు : ఆది మేఘన అల్లుడు : ఆది మేఘనాథ్

మరదలు : సీతంశెట్టి విజయలక్ష్మి
కుమారుడు - కోడలు : అచ్చుత బాలాజి - మధుపల్లవి
మనుమరాళ్లు : అచ్చుత మోనాశ్రీత, పూజా శ్రీహాస్నీ
అల్లుడు : సీతంశెట్టి మధుకిరణ్

ఉత్తరక్రియలు :
తేది 25.01.2024 గురువారం మర్రిపాడు మండలం, పొంగూరు గ్రామంలోని మా స్వగృహము నందు జరుగును. కావున తెలియజేయడమైనది.

# రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా భద్రతా చర్యలు

నివారణకు చేపడుతున్న కార్యక్రమాలను డిటిసి చందర్ వివరించారు. దేశంలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో 50 శాతం పైగా యువత మృత్యువాత పడుతుందని, రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు తమ శాఖ ఆధ్వర్యంలో అన్ని కళాశాలలు, హై స్కూల్ లలో అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు చందర్ చెప్పారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నగరంలోని అన్ని ప్రధాన కూడళ్లను క్షుణ్ణంగా పరిశీలించి సిగ్నల్స్ ఏర్పాటు, హైమాస్ట్ లైట్లను అమర్చలే చర్యలు చేపట్టాలన్నారు. జాతీయ రహదారి విస్తరణ పనులు జరుగుతున్నందున ప్రమాదాలు జరగకుండా సైన్ బోర్డులు, డేంజర్ గుర్తులు, డైవర్షన్ బోర్డులు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని నేషనల్ హైవే అధికారులను ఆదేశించారు. జాతీయ రహదారిలో నిత్యం ప్రమాదాలు జరుగుతున్న బుజబుజ నెల్లూరు, మనుబోలు సమీపంలోని బద్వేల్ క్రాస్ రోడ్డు వద్ద ప్రమాదాల నివారణకు లైట్లు బ్లింకింగ్ చేయడం, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం వంటి చర్యలు చేపట్టాలన్నారు. నెల్లూరు నగరంలోని ట్రాఫిక్ పోలీసులకు జాకెట్లు, గ్లౌజులు, ఎయిర్ ప్యూరిఫైయర్లను అందించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే గోల్డ్ అవర్ లో బాధితుడికి సహాయ సహకారాలు అందించి కాపాడిన వారికి ప్రోత్సాహకంగా గుడ్ సమారిటరన్ అవార్డు కింద రూ 5000 నగదు బహుమతి, సర్టిఫికెట్ను అందజేయాలని, దీనిపై విస్తృతంగా ప్రచారం చేయాలని అధికారులకు సూచించారు. రిపబ్లిక్ డే రోజున ఇద్దరికీ ఈ అవార్డు అందించేలా చర్యలు చేపట్టాలని డిటిసి చందర్ ను ఆదేశించారు. రోడ్డు భద్రతా కమిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను తప్పకుండా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు.

**రోడ్డుపైకి పశువులు రాకుండా చర్యలు చేపట్టాలి : ఎస్పీ తిరుమలేశ్వర్ రెడ్డి**

జిల్లా ఎస్పీ తిరుమలేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ పొదలకూరు-రాపూరు, పొదలకూరు- నెల్లూరు, మర్రిపాడు- ఆత్మకూరు రహదారిపై సమీప గ్రామాల ప్రజలు తమ పశువులను వదులుతున్నారని, దీంతో వాహనాలకు పశువులు రాత్రి సమయాల్లో కనిపించకుండా ఉండడం, అడ్డుగా రావడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని ఎస్పీ చెప్పారు. పలుమార్లు అవగాహన కల్పించినప్పటికీ రోడ్డుపైకి పశువులను వదులుతున్నారని చెప్పారు. పశువుల నుంచి ప్రమాదాలు జరగకుండా రేడియం పెయింటింగ్ ను పశువులకు పూస్తే రాత్రి సమయాల్లో ప్రమాదాలను నివారించవచ్చుని, ఈ దిశగా పంచాయతీ అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. రోడ్లపైకి పశువులను వదులుతున్న యజమానులపై కూడా చర్యలు తీసుకుంటామని ఎస్పీ స్పష్టం చేశారు. రోడ్డు ప్రమాదాలను నివారించడమే లక్ష్యంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అప్రమత్తంగా ఉంటూ చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్పీ చెప్పారు. ఆత్మకూరు బస్టాండ్ సమీపంలోని సాయిబాబా గుడి కూడలి వద్ద తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, వీటి నివారణ కు తక్షణమే చర్యలు తీసుకోవాలని, ఈసారి ప్రమాదాలు జరిగితే ఎన్ హెచ్ అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో డిటిసి చందర్, నేషనల్ హైవేస్ పిడి దేవేష్ గోయల్, ట్రాఫిక్ డిఎస్పి సుబహాన్, ఎన్ హెచ్ ఆర్ అండ్ బి డిఇఇ అనిల్ కుమార్ రెడ్డి, ఆర్టీవో సుధాకర్ రెడ్డి, డిఎంహెచ్ఓ ఖాదర్ వలీ, డీఈవో గంగా భవాని, డిప్యూటీ సిటీ ప్లానింగ్ ఆఫీసర్ దేవి కుమారి, మున్సిపల్ ఎస్ఈ సంపత్ కుమార్, ఆర్ అండ్ బి ఎస్ఈ గంగాధర్, ప్రజా రవాణా అధికారి శేషయ్య, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు మురళీమోహన్, బాల మురళీకృష్ణ, రాంబాబు, వై వి పూర్ణచంద్రరావు, స్వప్నిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మాస్టర్ ప్రణాళికతో రూ.1000 కోట్లతో రూరల్ అభివృద్ధి- ఎంపీ ఆదాల

మాస్టర్ ప్రణాళికలను రూపొందించమని, దానికి అనుగుణంగా అభివృద్ధి ప్రణాళిక చర్యలను సిద్ధం చేస్తున్నామని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, రూరల్ ఇన్చార్జ్ ఆదాల ప్రభాకర్ రెడ్డి స్పష్టం చేశారు. 12వ డివిజన్లోని వావిలేటుపాడు గ్రామం ఎస్టీ కాలనీలో పలు అభివృద్ధి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ నిరంతరం ప్రజా అభివృద్ధిని ఆకాంక్షించే వారిపై కొందరు రాజకీయ లబ్ధి కోసం అవాస్తవాలతో కూడిన బురదచల్లే అసత్య ప్రచారాలను చేయడమే పనిగా పెట్టుకున్నారని, అటువంటి వారిని, వారి మాటలను ప్రజలు ఎట్టి పరిస్థితులలోను నమ్మవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు భారతదేశంలో ఏ రాష్ట్రంలో కూడా అమలు కావడంలేదని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి తెలిపారు. సంక్షేమ పథకాల ఫలాలను దళారుల ప్రమేయం లేకుండా నేరుగా అర్హత కలిగిన లబ్ధిదారుల ఖాతాల్లోకి నగదును జమ చేసిన ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఇప్పటికే 12వ డివిజన్ అభివృద్ధి కోసం ఐదు కోట్ల రూపాయలు నిధులను ఖర్చు చేయడం జరిగిందని ఎంపీ ఆదాల చెప్పారు. ఈ ప్రాంతం దినదినాభివృద్ధిచెందే ప్రాంతం కాబట్టి ఇక్కడ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రానున్న కాలంలో మరిన్ని ఎక్కువ స్థాయిలో నిధులు కేటాయించి అభివృద్ధి చేయడం జరుగుతుందని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి స్థానిక ప్రజలకు హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రజలకు మంచి చేస్తున్న సీఎం జగన్మోహన్ రెడ్డికి అండగా, నెల్లూరు రూరల్ నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తున్న తనకు రానున్న ఎన్నికల్లో సంపూర్ణ మద్దతు ఇవ్వాలని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి కోరారు. 12వ డివిజన్లోని వావిలేటుపాడు ఎస్టి కాలనీలో నెల్లూరు నగరం మేయర్ పోట్లూరు స్రవంతి జయవర్ధన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి 12వ డివిజన్ అధ్యక్షులు పొట్లూరు జయవర్ధన్ అధ్యక్షత వహించారు. మాజీ డీసీసీబీ చైర్మన్ ఆనం విజయకుమార్ రెడ్డి, ఏయంసీ చైర్మన్ పేర్నాటి కోటేశ్వరరెడ్డి, రాష్ట్ర వైస్సార్సీపీ బీసీ విభాగం జాయింట్ సెక్రెటరీ సీహెచ్ హరిబాబు యాదవ్ తదితరులు ప్రసంగించారు.

ఈ కార్యక్రమంలో నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, యంపీపీ బూడిద విజయ కుమార్, క్లస్టర్ -1 అధ్యక్షులు ముడియాల రామిరెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, మాజీ ఏయంసీ చైర్మన్ ఎంబెటి ఏసునాయుడు, స్థానిక డివిజన్ నాయకులు ఉయ్యాల వెంకటేష్ , ఉయ్యాల మధు, ప్రభాకర్ రెడ్డి, షేక్ శుభహన్, ఉయ్యాల మస్తాన్ తదితరుల తోపాటు కార్పొరేటర్ తాళ్లూరు అవినాష్, జిల్లా వైస్సార్సీపీ యూత్ అధ్యక్షులు మంగళపూడి శ్రీకాంత్ రెడ్డి, రాష్ట్ర యూత్ అధికార ప్రతినిధి జీవీ ప్రసాద్, శ్రీ ఇరుకలల పరమేశ్వరి దేవస్థానం చైర్మన్ రావు శ్రీనివాసరావు, పార్టీ సీనియర్ నాయకులు పాశం శ్రీనివాస్, లేబురూ పరమేశ్వర రెడ్డి, యాకసిరి శరత్ చంద్ర, కువ్వాకొలు బాబ్జి యాదవ్, ఐరెడ్డి సుబ్బారెడ్డి, వేలూరు శ్రీధర్ రెడ్డి, బోయిల్ల ఆదిరెడ్డి, తాళ్లూరు సురేష్ బాబు, సిహెచ్ సూరిబాబు, స్వర్ణ జీవన్ ప్రసాద్, దువ్వూరు భాస్కర్ రెడ్డి, షేక్ మహమ్మద్ వలి, వై శ్రీనివాసులురెడ్డి, ఓ మురళీరెడ్డి స్థానిక డివిజన్ నాయకులు, కార్యకర్తలు, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, వార్డు సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు తదితరులు ఈ కార్యక్రమానికి హాజరైనారు.

## సీఎం జగనన్నకు స్వాగతం పలికిన ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ఎన్ డి సి సి బి చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి.

**తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్**తిరుపతిలో ఇండియా టుడే ఎడ్యుకేషన్ సమ్మిట్ లో పాల్గొనేందుకు రేణిగుంట విమానాశ్రయానికి విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు, నవరత్నాలు నిర్మాత వైయస్ జగన్ మోహన్ రెడ్డి కి పుష్పగుచ్ఛం అందజేసి, సాదర స్వాగతం పలికిన సూళ్లూరుపేట శాసనసభ్యులు, మాజీ తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు కిలివేటి సంజీవయ్య . ఎన్ డి సి సి బి చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డిగారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రతి నాయకుడు పార్టీ అభ్యర్థి కొరకు కృషి చేసే విధంగా కలుపుకొని పోయి అత్యధిక మెజార్టీతో నియోజకవర్గంలో విజయం సాధించాలని తెలియజేశారని సమాచారం

## నెల్లూరు నగరంలో రా కదలి రా సభ

మొదట చంద్రబాబు సభ కోవూరులో నిర్వహించదలిచామని అనువైన స్థలం లేకపోవడంతో నెల్లూరు నగరంలోని వేణుగోపాల స్వామి గ్రౌండ్స్ కు మార్చామని తెలిపారు.

చంద్రబాబుకు సభకు స్థలాలు ఇచ్చే వారిని వైసిపి వారు ఒత్తిళ్ళకు గురిచేస్తున్నారని ఇటువంటి జులుం పనులు ఎన్నో రోజులు సాగవని ప్రజలు త్వరలో దీనికి తగిన జవాబు ఇవ్వబోతున్నారని అన్నారురా కదలి రా సభ టిడిపి కార్యకర్తల కోసం ఏర్పాటు చేసింది కాదని ప్రజల కోసం ఏర్పాటు చేసిందని ప్రజలంతా మమేకమై కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని పిలుపునిచ్చారు.వారితో పాటు కావలి, కోవూరు నియోజకవర్గాల ఇంఛార్జి లు మాలేపాటి సుబ్బానాయుడు, పోలంరెడ్డి దినేష్ రెడ్డి, చంచల్ బాబు యాదవ్, తాళ్లపాక అనురాధ, రాష్ట్ర కార్యదర్శులు జెన్ని రమణయ్య, బొమ్మి సురేంద్ర, పమిడి రవికుమార్ చౌదరి, మల్లిసెట్టి వేంకటేశ్వర్లు, రాజా నాయుడు, కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి నన్నేసాహెబ్, రవీంద్రబాబు పాల్గొన్నారు.

## సీఎం జగన్ మోహన్ రెడ్డిని ను కలిసిన జగనన్న సేవా సమితి అధ్యక్షులు. మహేంద్ర రెడ్డి.



గూడూరు రూరల్ .మేజర్ న్యూస్.సీఎం జగన్ మోహన్ రెడ్డిని బుధవారం తిరుపతిలోని రేణిగుంట విమానాశ్రయంలో జగనన్న సేవా సమితి అధ్యక్షులు ఊటుకూరు మహేంద్ర రెడ్డి, జడ్పిటిసి సభ్యురాలు ఊటుకూరు యామిని రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించి ఘన స్వాగతం పలికారు.సీఎం జగన్మోహన్ రెడ్డి వారితో ముచ్చటిస్తూ ఏం మహేంద్ర రెడ్డి, యామిని రెడ్డి ఎలా ఉన్నారు. గూడూరు ఎలా ఉందంటూ ఆయన అడిగి తెలుసుకున్నారు. బాగున్నాం సార్ గూడూరు బాగుంది సార్ అంటూ ఆయన కు తెలిపారు.ఈసారి ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని గూడూరు నియోజకవర్గంలో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈసారి కచ్చితంగా వైకాపా ఘనవిజయం సాధిస్తుందని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని ఆయన తెలియజేశారు.

# జన నీరాజనాల నడుమ విజయీభవ యాత్ర

**దివంగత మంత్రి గౌతమ్ రెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే మేకపాటి**

**: కోటితీర్థంలో రూ.1.80 కోట్ల అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే**

**: శివాలయంలో ప్రత్యేక పూజలు**

**: ప్రజలు దీవిస్తే సంక్షేమ పాలన కొనసాగిస్తాం : ఎమ్మెల్యే మేకపాటి**

**చేజర్ల, మేజర్ న్యూస్:** ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి నిర్వహిస్తున్న విజయీభవ యాత్ర జన నీరాజనాల నడుమ ప్రజల ఆశీర్వాదాలతో సాగుతోంది. నియోజకవర్గంలోని చేజర్ల మండలం కోటితీర్థం గ్రామంలో బుధవారం ఎమ్మెల్యే మేకపాటి విజయీభవ యాత్రను నిర్వహించారు.కోటితీర్థంకు విచ్చేసిన ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డికి స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శాలువాలు, పూలమాలలతో సత్కరించి తమ గ్రామంలో అభివృద్ధి పనులను ప్రారంభించాలంటూ సాదరంగా ఆహ్వానం పలికారు.ాలుత ప్రముఖ పుణ్యక్షేత్రమైన కోటితీర్థంలోని శివాలయంలో ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ మర్యాదలతో పూర్ణకుంభస్వాగతంలో ఆలయ అర్చకులు ఎమ్మెల్యే మేకపాటికి స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహింపచేశారు. అనంతరం కోటితీర్థంలో రూ.1.80 కోట్లతో పలు అభివృద్ధి పనలను ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి ప్రారంభించారు. సందర్భంగా కోటితీర్థంలోని గంగిరెడ్డి కాలువ బ్రిడ్జి ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి, స్వచ్ఛభారత్ షెడ్ ప్రారంభించారు. అనంతరం ప్రతి ఇంటికి తాగునీటికి సరఫరా చేసే పథకాన్ని



ప్రారంభించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గ్రామీణ ప్రాంతలకు సేవలందించే లక్ష్యంతో ఏర్పాటు చేసిన సచివాలయం, రైతు భరోసా కేంద్రం, విలేజ్ హెల్త్ క్లినిక్ ల నిర్మాణాలు పూర్తి కావడంతో వాటిని ప్రజాప్రతినిధులు, నాయకులతో కలసి ఎమ్మెల్యే మేకపాటి ప్రారంభోత్సవం నిర్వహించారు.గడప గడపకు మన ప్రభుత్వం నిధులతో గ్రామంలో నిర్మించిన పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి ప్రారంభోత్సవం నిర్వహించారు. అనంతరం అందరికి తాగునీటిని అందించే ఆర్ఓ ప్లాంట్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా గ్రామంలో మేకపాటి గౌతమ్ రెడ్డి ఘాట్ పేరుతో ఏర్పాటు చేసిన దివంగత మంత్రివర్యులు మేకపాటి గౌతమ్ రెడ్డి



**మేజర్ న్యూస్ కలిగిరి** కలిగిరి మండల కేంద్రము లోని పాతూరు కు చెందిన తమ్మని సుశీలమ్మ వృద్ధాప్యంలో ఆర్థిక సమస్యలతో ఇబ్బంది పడుతున్నటువంటి విషయమును స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ అధినేత, ఉదయగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీ కాకర్ల సురేష్ దృష్టికి తీసుకురాగా, వెంటనే స్పందించిన శ్రీ కాకర్ల సురేష్ స్థానిక నాయకుల ద్వారా తక్షణ ఆర్థిక సహాయము అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు పోలిశెట్టి మహేష్, పందిల్ల అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ అధికారి ఆకస్మిక తనిఖీ.



**ఉదయగిరి మేజర్ న్యూస్** మండలం లోని పురుగు మందుల దుకాణాలను మండల వ్యవసాయ అధికారి ఆంజనేయులు నాయక్ బుధవారం ఆయన ఎరువుల దుకాణాలను తనిఖీ లో భాగంగా దుకాణాల ఇన్వాయిసులు బిల్ బుక్కులు స్టాక్ రిజిస్టర్ లను పరిశీలించారు. ముఖ్యంగా ఈరోజు దుకాణంలో నిర్మూలన చేసిన గ్లైఫోసేట్ మందు అమ్మకాలు జరుగుతున్నాయా లేదా ఎరువులు దుకాణాలను తనిఖీ చేశారు. నిర్మూలించిన గడ్డి మందులు దుకాణ యాజమానులు అమ్మ రాదని ఆ మందును ఎప్పుడో బ్యాండ్ చేశారని వాటి అమ్మకాలు జరిగితే కఠిన చర్యలు తప్పవని దుకాణ యాజమాన్యపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ రాజశేఖర్ దుకాణ యాజమానులు పాల్గొన్నారు.

## భూములు కోల్పోయిన రైతులతో ఆర్డీఓ సమీక్ష



**ఉదయగిరి మేజర్ న్యూస్.** దుత్తలూరు నుండి సీతారాంపురం వరకు ఎన్ హెచ్ 167 బిజి హైవే నిర్మాణం లో భూమి కోల్పోయిన కుర్రపల్లి రైతులతో ఆత్మకూరు ఆర్డీవో మధులత సమావేశం నిర్వహించారు. బుధవారం శకునాలపల్లి సచివాలయంలో ఆమె రైతులతో సమావేశం నిర్వహించి మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం రైతులకు రావాల్సిన నష్టపరిహారం భూమి కోల్పోయిన ప్రతి రైతుకు అందుతాయని నష్టపరిహారం పెంపుపై సంబంధిత అధికారులకు నివేదికను అందజేస్తామని తమ వంతుగా భూమి కోల్పోయిన రైతుల కుటుంబాలు ఆదుకునేందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సానా శ్రీనివాసులు రెడ్డి రైతులు సిబ్బంది పాల్గొన్నారు.

## వన్యకుల క్షత్రియ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ.



**ముత్తుకూరు, జనవరి 23(మేజర్ న్యూస్)** వన్నె కుల క్షత్రియ అగ్నికుల క్షత్రియ సంఘం నూతన క్యాలెండర్ డైరీ ని మండల తాసిల్దార్ బాలకృష్ణారెడ్డి, ఎంపీడీవో లక్ష్మణ్ కుమారు సంయుక్తంగా ఆవిష్కరణ చేశారు. బుధవారం ఆ సంఘం నాయకులు ఈ కార్యక్రమాన్ని జరిపించారు. ఎస్ పి ఎస్ ఆర్ నెల్లూరు జిల్లా వన్య కులక్షత్రియ అగ్నికుల క్షత్రియ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్, డైరీ నువారి చేతుల మీదగా సంఘ నాయకులు ఆవిష్కరించి అభినందనలు తెలిపారు. బీసీలు సామాజికంగా ఆర్థికంగా ఎదగాలని అధికారులు సూచనచేశారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు గండవరం గోపాలకృష్ణ, దయాకర్, బాచిరెడ్డి, సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

# వికసిత భారత్ సంకల్ప యాత్ర పాల్గొన్న అరుణాచల్ ప్రదేశ్ బీజేపీ రాజ్యసభ. సభ్యులు... నాభం రేబియా



**వింజమూరు మేజర్ న్యూస్** ఉదయగిరి నియోజకవర్గం వింజమూరు మండలంలోకేంద్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి ,సంక్షేమ పథకాలను ప్రతి గ్రామములో ప్రజలకు వివరించేందుకు ప్రధాని నరేంద్ర మోదీ వికసిత భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని అరుణాచల్ ప్రదేశ్ బీజేపీ రాజ్యసభ సభ్యులు నాభం రేబియా తెలిపారు రేషన్ బియ్యం పూర్తిగా ప్రజలకు అందించేది కేంద్ర ప్రభుత్వమేనని రాష్ట్ర ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేదని అరుణాచల్ ప్రదేశ్ రాజ్యసభ సభ్యులు నాభం రేబియా తెలిపారు.వింజమూరు లోని ఉదయగిరి నియోజకవర్గ ఇంచార్జి రంగారావు నివాసం లో అయన విలేకర్లతో మాట్లాడారు .ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రేషన్ బియ్యం తామే ఇస్తున్నామంటూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని అయన ఆరోపించారు .ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వం లో వస్తున్న ఎన్నో పథకాలకు రాష్ట్ర ప్రభుత్వాలు తమ పేరుపెట్టుకుని ప్రజలను తప్పుదోవపట్టిస్తున్నారని అయన తెలిపారు .ప్రధాని మోదీ మహిళలకు పెద్దపీట వేయడం జరిగిందని అయన అన్నారు . అదేవిధంగాఆర్టికల్ 370 సాధ్యం కాదని ప్రతిపక్షాలు విమర్శించాయి కానీ జమ్మూ కాశ్మీర్ లో ఆర్టికల్ 370 అమలులో ఉందని అయన తెలిపారు .గతం లో ఎంతో మంది ప్రధానులు వచ్చినప్పటికి అయోధ్య రామమందిర నిర్మాణం ప్రధాని నరేంద్ర మోదీ సారధ్యం లోనే సాధ్యమైనదని అయన అన్నారు .ప్రజలకు ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా ప్రతి పేదవాడికి ఇల్లు ఇవ్వడం జరిగిందని అయన తెలిపారు . రాష్ట్ర ప్రభుత్వాలు ప్రధాని పై వున్న అసూయతో కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ ,అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు తెలియజేయడం లేదని అయన ఆరోపించారు .దేశ దేశాలు తిరుగుతున్నప్పుడు మాది భారతదేశం అని చెప్తే అక్కడి వారు గౌరవం తో నమస్కరిస్తున్నారని ఇది ప్రధాని మోదీ వలనే సాధ్యమైనదని అయన తెలియజేసారు .ఇండియా బలపడుతుందని ప్రపంచదేశాలలో మరో మూడు సంవత్సరాలలో ఆర్థికం గా 3వ దేశం గా ఇండియా ఆవిర్భావం కాబోతుందని అయన తెలిపారు . ప్రతి దేశం భారతదేశం వైపు చూస్తుందని అయన అన్నారు .ప్రపంచం లోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం ఇండియా అని అయన అన్నారు ఈ కార్యక్రమములో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భరత్ కుమార్ ,బీజేపీ జిల్లా అధ్యక్షులు వంశీధర్ రెడ్డి ,బీజేపీ జిల్లా ప్రధానకార్యదర్శి బుజ్జిరెడ్డి ఎంపీటీసీ కుట్టిపోయిన మాధవ్,ఉపాధ్యక్షులు నారాయణరెడ్డి ,ఉదయగిరి నియోజకవర్గ బీజేపీ ఇంచార్జి రంగారావు కిసాన్ మోర్చ రాష్ట్ర అధ్యక్షుడు కంచర్ల మురళీధర్ నాయుడు రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కాకు విజయలక్ష్మి కలిగిరి మండల అధ్యక్షులు చంద్రమౌళి ప్రధాన కార్యదర్శి బుట్టా విజయ్ దేగ మధు గుణ్ణం ప్రసాద్ రెడ్డి చల్లా హనుమాన్ రెడ్డి ముదుమల రమేష్ రెడ్డి అన్నపురెడ్డి మురళి రెడ్డి మేకపాటి మాలాద్రి నాయుడు మాలేపాటి మల్లికార్జున్ నాయుడు మద్దూరి నాగేశ్వరరావు శివారెడ్డి మెంటా రమేష్ ఆవుల రోశయ్య వెంకటస్వామి నాయుడు రమణయ్య హరి గోపాల్ రెడ్డి సుబ్బారెడ్డి నారాయణ మన్నేటి వెంకటరెడ్డి మాలకొండయ్య నాయుడు నందనవరం ప్రభాకర్ సి వి సి సత్యం తదితరులు పాల్గొన్నారు .

# హెడ్స్ సంస్థ ఆధ్వర్యంలో బాలికల అభివృద్ధిపై అవగాహన సదస్సు

**అనుమసముద్రంపేట మేజర్ న్యూస్** ఏఎస్ పేట లోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం లో ఆంధ్రప్రదేశ్ ప్రో -చైల్డ్ గ్రూప్ నెల్లూరు జిల్లా చైల్డ్ రైట్స్ ఫోరం సహకారంతో హెడ్స్ సంస్థ డైరెక్టర్ వెలగపాటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా విద్యార్థినిలకు బాలికల అభివృద్ధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా హెడ్స్ సంస్థ డైరెక్టర్ వెలగపాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 18సంవత్సరములు నిండని బాలికలు 21 సంవత్సరం నిండని బాలుర కు వివాహం చేస్తే బాల్యవివాహాలు అంటారని అలా చేస్తే రెండు సంవత్సరముల జైలు శిక్ష లేదా లక్ష రూపాయల జరిమానా లేదా రెండు శిక్షలు కూడా విధించబడతాయి బాలికల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం వైయస్సార్ కళ్యాణమస్తు షాది తోఫ లాంటి కార్యక్రమాలు ప్రవేశపెట్టిందని తెలిపారు తెలుగు ఉపాధ్యాయురాలు శ్రీవాణి

మాట్లాడుతూ మనకి అసౌకర్యము బాధ నష్టము కలిగించినట్లయితే చైల్డ్ లైన్ 1098 కి పోలీస్ 100 కి లేదా ఉమెన్ హెల్ప్ లైన్ 181 కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వవచ్చు అని పేర్కొన్నారు ఎవరైనా మీ శరీర రహస్య భాగాలను తాకిన మరియు వారి స్పర్శ మీకు అసౌకర్యాన్ని భయాన్ని కలిగించిన వెంటనే అక్కడినుండి వారికి సాధ్యమైనంత దూరంగా వెళ్లి ఆ విషయాన్ని నీకు నమ్మకస్తులైన పెద్దవారికి కానీ తల్లిదండ్రులకు గాని చెప్పాలి అని తెలిపారు ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయలక్ష్మి మాట్లాడుతూ సమాజంలో బాల బాలికలు ఇద్దరూ సమానులేని ఇద్దరినీ సమానంగా చూడవలసిన బాధ్యత సమాజం పైన రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు పైన ఉన్నదని తెలిపారు బాల్య వివాహాలు నిరోధించడానికి ప్రభుత్వము వివాహం చేసుకునే దానికి రిజిస్ట్రేషన్ తప్పనిసరి చేసింది రిజిస్ట్రేషన్ చేసినందు వల్ల పెళ్లి కుమార్తె పెళ్లి కుమారుడు వయస్సు తెలుస్తుంది వివాహ రిజిస్ట్రేషన్ కోసము పెళ్లి కుమార్తె పెళ్లి కుమారుడు ఆధార్ కార్డులు 2 పుట్టిన తేదీ 10వ తరగతి మార్కులు లిస్ట్ లేదా పాస్ పోర్టులు 3 పెళ్లి పత్రికలు 4 వివాహానికి సంబంధించిన ఫోటోలు 5 వివాహము జరిగిన కళ్యాణ



మండపము లేదా దేవాలయ రసీదు 6 ముగ్గురు సాక్షులు వారి ఆధార్ కార్డులు 7 వివాహ దరఖాస్తు 8 వివాహ రిజిస్ట్రేషన్ అన్నియు రిజిస్ట్రేషన్ శాఖ వెబ్సైట్ నందు పొందవచ్చును ఆన్ లైన్ ద్వారా స్లాట్ బుక్ చేసుకో వచ్చు అని అన్నారు పాఠశాల ఎస్ ఓ శ్రీ లక్ష్మమ్మ మాట్లాడుతూ ప్రతి సంవత్సరము జనవరి 24 జాతీయ బాలిక దినోత్సవం నిర్వహించబడుతుంది అని అన్నారు సమాజంలో బాలికల సంరక్షణ హక్కులు ఆరో అంశాలపై అవగాహన కల్పిస్తారని అన్నారు అలాగే హెడ్స్ సంస్థ తరుపున బహుమతులు ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని కస్తూరిబాయి వేషధారణ ప్రథ ఏడవ తరగతి భరతమాత శివ పూజ 8వ తరగతి మీరాబాయి మానస ఆరో తరగతి మాతృమూర్తి మహేశ్వరి ఝాన్సీ లక్ష్మి దేశ్మా డాక్టర్ పద్మలు వేషధారణలో గొప్పగా ఉన్నందున వారికి బహుమతులు ప్రధానం చేయడం జరిగిందని ఇది ఎంతో సంతోషంగా ఉందని వెలగపాటి వెంకటేశ్వర్లు అన్నారు. జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా అనేకమంది బాలికలు ప్రతిభావంతులైన మహిళల వేషధారణలు వేసి అందరినీ ఆకట్టుకున్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయునులు సిబ్బంది విద్యార్థినులు పాల్గొన్నారు

# గరిమెన పెంట పంచాయతీలో ప్రజా దీవెన యాత్ర

**కొండాపురం మేజర్ న్యూస్** ఉదయగిరి నియోజకవర్గం లో బొల్లినేని వెంకట రామారావు చేపట్టిన ప్రజా దీవెన యాత్ర భాగంగా ఆయన సంఘీభావంగా, కొండాపురం మండల టిడిపి పార్టీ కన్వీనర్ మామిళ్ళపల్లి ఓంకార్ ఆధ్వర్యంలో మండలంలోని గరిమిన పెంట పంచాయతీలో అద్భుతంగా మొదలుపెట్టడం జరిగింది, ప్రజల నుండి విశేషమైన స్పందన లభించింది, ఉదయగిరి నియోజకవర్గం లోనీ ప్రజలు తెలుగుదేశం పార్టీకి అండగా ఉంటామని బొల్లినేని రామారావు గారిని భారీ ఆధిక్యంతో గెలిపించుకుని, చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిని చేసే విధంగా మేము అందరం సహకరిస్తామని ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తెలియజేయడం చాలా సంతోషకరమైన విషయం, ఇదేవిధంగా కొండాపురం మండలంలోని ప్రతి ఇంటికి, గ్రామాల్లోని ప్రతి ఇంటికి ఈ ప్రజా దీవెన యాత్రను తీసుకెళ్లి ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా ముందుకు తీసుకెళ్తామని తెలియజేస్తున్నాను, అదే విధంగా నిన్న విడుదల అయిన నూతన ఓటర్ లిస్ట్ లు, అన్ని పంచాయతీలు బూతులు వారీగా స్వయంగా మండల పార్టీ నాయకులు వారి దగ్గరకు వెళ్ళి వారికి ఓటర్ లిస్ట్ అందజేసి వారికి తగిన సూచనలు ఇవ్వడం జరిగింది

# క్రీడాకారుల ప్రతిభకు ప్రోత్సాహమే ఆడుదాం ఆంధ్రా : ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి









## నియోజకవర్గస్థాయి క్రీడాపోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే మేకపాటి

**ఆత్మకూరు, మేజర్ న్యూస్ :**గ్రామీణ ప్రాంత క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను ప్రోత్సహించే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆడుదాం ఆంధ్రాలాంటి క్రీడా సంబరాన్ని నిర్వహిస్తున్నారని, ఆత్మకూరు నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి అత్యుత్తమ ప్రతిభ కనబరిచి నియోజకవర్గ స్థాయికి వచ్చిన క్రీడాకారులందరికి అభినందనలు తెలుపుతున్నామని ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు.బుధవారం ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆడుదాం ఆంధ్రా నియోజకవర్గస్థాయి పోటీలను జిల్లా జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాథ్, ట్రైనీ కలెక్టర్ విద్యాధరి, ఆత్మకూరు ఆర్డీఓ మధులతలతో కలసి ఆయన లాంఛనంగా ప్రారంభించారు. తొలుత క్రీడాకారుల వద్ద గౌరవ వందనాన్ని స్వీకరించిన ఎమ్మెల్యే మేకపాటి క్రీడాజ్యోతిని వెలిగించి పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాలలు, కళాశాలలకే పరిమితమైన క్రీడా పోటీలను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించే లక్ష్యంతో ఇప్పటి వరకు దేశంలో మరెవ్వరూ చేయలేని విధంగా ఇలాంటి క్రీడా సంబరాన్ని ఏర్పాటు చేశారని, అధికారులతో పాటు ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు క్రీడాకారులను ప్రోత్సహించి నియోజకవర్గస్థాయికి వచ్చేలా చూశారని, ఈ క్రీడాకారులే జిల్లా, రాష్ట్రస్థాయి క్రీడాపోటీల్లో పాల్గొనేలా వారికి మరింత ప్రోత్సాహం అందిస్తామని తెలిపారు.ఆత్మకూరు నియోజకవర్గంలోని 93 సచివాలయాల పరిధిలోని క్రీడాకారులు తమలోని ప్రతిభను ప్రదర్శించి మండలస్థాయికి, అనంతరం నియోజకవర్గస్థాయికి ఎదిగారని, సంగం మండలం దువ్వూరులో కబడ్డీ మంచి క్రీడాకారులు ఉన్నారని తెలిసిందని, ఇలాంటి క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఈ క్రీడా సంబరమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. క్రీడాభివృద్ధి కోసం ముఖ్యమంత్రి జగనన్న చేస్తున్న ఇలాంటి ప్రోత్సాహాన్ని చూసి ఈ ప్రాంత క్రీడాకారులకను ప్రోత్సహించేలా రూ.10లక్షలు అందచేసేలా కృషి చేస్తామని అన్నారు. ప్రతి ఒక్కరూ గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమం లో మండలాధ్యక్షుడు కేతా వేణుగోపాలరెడ్డి, మున్సిపల్ జె సీ ఎస్ కన్వీనర్ డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య, ఎంపీ డివో ఐజాక్ ప్రవీణ్, మున్సిపల్ ఛైర్పర్సన్ వెంకటరమణమ్మ, వైస్ చైర్మన్ లు డాక్టర్ శ్రావణ్ కుమార్ రెడ్డి, సర్దార్, వైసీపీ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల ఆర్థిక బకాయిలు వెంటనే చెల్లించాలి



**ఆత్మకూరు, మేజర్ న్యూస్ :**ఉద్యోగులకు ప్రభుత్వం చెల్లించవలసిన ఆర్థిక బకాయిల చెల్లింపు కోసం బి టి ఏ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు మూడు దశల పోరాటంలో భాగంగా బుధవారం ఆత్మకూరు మండల, డివిజన్ అధికారులకు ఆత్మకూరు డివిజన్ బిటిఏ నాయకులు వినతిపత్రాలు సమర్పించారు. ఈకార్యక్రమంలో బిటిఏ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ ఆర్.వెంకటేశ్వర్లు, ఆత్మకూరు మండల అధ్యక్షులు జె.కొండయ్య, ప్రధాన కార్యదర్శి డాక్టర్.యం.ప్రసాద్, అనంతసాగరం మండల అధ్యక్షులు బి.బాలయ్య, సంయుక్త కార్యదర్శి ఆర్.వెంకటరమణ, బిటిఏ నాయకులు స్నేహకుమార్ తదితరులు పాల్గొన్నారు

## సింహాద్రి మెగా మార్ట్ సంక్రాంతి కానుకలు



**ఆత్మకూరు, మేజర్ న్యూస్ :** ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని జెఆర్ పేటలో గల సింహాద్రి మెగా మార్ట్ సంక్రాంతి సందర్భంగా గత నెల రోజుల్లో రూ.5 వేలు పైన సామానులు కొనుగోలు చేసిన వారికి సంక్రాంతి ఆఫర్ ను ఏర్పాటు చేసి బుధవారం మార్ట్ తృతీయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని గెలుపొందిన వారికి బుధవారం బహుమతులు అందచేశారు. మొదటి బహుమతి వాశిలి గ్రామానికి చెందిన హర్షవర్ధన్ కెన్ స్టార్ కూలర్ గెలుపొందగా, మున్సిపల్ పరిధిలోని ఎల్ఆర్ పల్లికి చెందిన సత్యవాణి గ్యాస్ స్టౌవ్ గెలుచుకున్నారు. బండారుపల్లికి చెందిన నవీన్ బీపీయల్ రైస్ కుక్కర్ గెలుపొందారు. ఈ కార్యక్రమంలో మార్ట్ అధినేత సింహాద్రి, సిబ్బంది ఉన్నారు.

## 26న శ్రీ వేమ డిగ్రీ కళాశాలలో రక్తదాన శిబిరం

### రక్తదానం చేయండి...ప్రాణదాతలు కండి



**తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్** రిపబ్లిక్ డే సందర్భంగా నాయుడుపేట పట్టణంలోని శ్రీ వేమ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో నెల్లూరు రెడ్ క్రాస్ సహకారంతో రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు కళాశాల కరస్పాండెంట్ తంబిరెడ్డి మనోహర్ రెడ్డి తెలిపారు. పట్టణంలోని ఉత్సాహవంతులైన యువకులు రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేయాలని ఆయన కోరారు. తమ కళాశాల ఆధ్వర్యంలో గత 16 సంవత్సరాలుగా రిపబ్లిక్ డే సందర్భంగా నిర్వహిస్తున్న రక్తదాన శిబిరంలో అధిక సంఖ్యలో యువకులు పాల్గొని రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని ఆయన కోరారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న అనేక మందికి నెల్లూరు ఐ ఆర్ సి ఎస్ సహకారంతో రక్తాన్ని అందజేసి సహాయపడుతున్నందుకు సంతోషంగా ఉందన్నారు. తమ కళాశాలలో ఈనెల 26వ తేదీన ఉదయం 9 గంటలకు రక్తదాన శిబిరం ప్రారంభమవుతుందని కరస్పాండెంట్ మనోహర్ రెడ్డి తెలియజేశారు.

# పట్టణ ప్రగతి యూనిట్ మరియు హ్యాండ్ వాష్ స్టేటస్ ప్రారంభం




**ఆత్మకూరు, మేజర్ న్యూస్ :** ఆత్మకూరులో పట్టణ ప్రగతి యూనిట్ను మరియు హ్యాండ్ వాష్ స్టేషన్ లను స్థానిక ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమం మెప్మా ఆధ్వర్యంలో కంప్యూటర్ ఎంబ్రాయిడరీ మిషన్ %ఖూ% యూనివర్సిటీ లో శిక్షణ ఇప్పించి తదుపరి కంప్యూటర్ ఎంబ్రాయిడరీ మిషన్ ను వారికి ఇప్పించడం జరిగింది. సునీత అను ఆమె ఎల్లార్ పల్లి లోని బంగ్లా తోట సెంటర్ వద్ద ఈరోజు నెలకొల్పటం జరిగింది. ఈ కార్యక్రమానికి శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి గారు విచ్చేసి వారి యొక్క కంప్యూటర్ ఎంబ్రాయిడరీ మిషన్ ఏ విధంగా వర్క్ చేస్తుంది ఒక గంటకు ఎన్ని డిజైన్లు వేయగలరు ఎంత ఆదాయం వస్తుందని ప్రొప్రైటర్ సునీత ని అడిగి ఆ వివరాలు తెలుసుకొన్నారు.ప్రభుత్వము మహిళా పారిశ్రామిక వేత్తలను చేయుటకు ఇలాంటి యూనిట్లు మొదటగా మన ఆత్మకు రావటం ఆనందకరమని తెలియజేశారు తదుపరి మున్సిపల్ ఆఫీస్ దగ్గర హ్యాండ్ వాష్ స్టేషన్ ను ప్రారంభించారు. చేతులు పరిశుభ్రంగా ఉంచుటవలన 80% రోగాలు తగ్గుతాయని దానికి సంబంధించి హ్యాండ్ వాష్ స్టేషన్ అంటే సోప్ వాటరు మరియు వాటర్ మిక్స్ అయ్యి హ్యాట్స్ పరిశుభ్రంగా ఉండేందుకు %బఅవ-ంవజూ% వారి సౌజన్యతో ఈరోజు ఏర్పాటు చేసిన యూనిట్ను ప్రారంభించారుతదుపరి చేతులు ఏ విధంగా పరిశుభ్రం పరుచుకోవాలో ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ వెంకట్ రమణమ్మ గారు పాల్గొన్నారు వైస్ ఛైర్పర్సన్ లు సీఎం ఎం అంకయ్య, సి ఓ మాధవి, ఆర్టీలు, పట్టణ సమైక్య అధ్యక్షరాలు లక్ష్మీ %వాఖీ% ఓ బి లు మరియు సంఘ సభ్యులు పాల్గొన్నారు

## జువ్వలపాలెంలో వికసితభారత్ సంకల్పయాత్ర.



నాయుడుపేట (మేజర్ న్యూస్):వికసిత భారత్ సంకల్పయాత్ర బుధవారం నాడు నాయుడుపేట మండలం లోని జువ్వలపాలెం గ్రామంలో జరిగినది. ఈ కార్యక్రమంలో కేంద్ర సంక్షేమ పథకాలను గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తూ అధికారులు, బిజెపి మరియు వైసీపీ నాయకులు పాల్గొనడం జరిగింది. అగ్రికల్చర్,ఎంపీడీవో, డాక్టర్స్, బ్యాంకర్స్, ఉపాధి హామీ పథకం ఎన్ఆర్ఈజీఎస్ మొదలగు మండల స్థాయి అధికారులు పాల్గొని కేంద్ర ప్రభుత్వం గ్రామాల వారిగా అందిస్తున్న స్కీముల గురించి తెలుపుతూ ఈ స్కీములు ఎంతమందికి చేరాయి, ఇంకా అందవలసిన వాళ్ళు ఉంటే తమ వద్దకు వచ్చి అర్జీలు ఇవ్వవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు డాక్టర్ రంగినేని కృష్ణయ్య, బొల్ల కాయల విజయభాస్కర్, కొప్పోలు సుబ్రహ్మణ్యం, మండల అధ్యక్షుడు రవి, వైసిపి నాయకులు యన్.సి.ఆర్, ఎన్ ప్రవీణ్ రెడ్డి, ఎన్ రఘురాం రెడ్డి మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొనండి. నాయుడుపేట మున్సిపల్ కమిషనర్ వి శ్రీనివాసరావు.



నాయుడుపేట (మేజర్ న్యూస్):ఈనెల 26వ తేదీన నాయుడుపేట మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఉదయం ఎనిమిది గంటల 30 నిమిషాలకు సూళ్లూరుపేట శాసనసభ్యులకు సంజీవయ్య అధ్యక్షతన మన దేశ 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించి జెండా పతాక ఆవిష్కరణ జరుగునని నాయుడుపేట మున్సిపల్ కమిషనర్ బి శ్రీనివాసరావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు వెలివేటి సంజీవయ్యతో పాటు నాయుడుపేట మిన్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక, వైస్ చైర్మన్ లు, కౌన్సిలర్ లు, మరియు మున్సిపల్ శాఖ అధికారులు పాల్గొంటారని, కనుక ప్రజలు కూడా పై సమావేశం లో పాల్గొనాలని ఆయన కోరారు.

## వి.వో.ఏ.లు సిఐటియులో చేరిక.

నాయుడుపేట (మేజర్ న్యూస్):నాయుడుపేట లోని సుందర్ రామిరెడ్డి భవన్ నందు బుధవారం నాడు వివోఏలు సిఐటియులో చేరారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులుగా సిఐటియు జిల్లా నాయకులు శివకవి ముకుంద, చాపల వెంకటేశ్వర్లు, గోపాలయ్య మొదలగు నాయకులు కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. వివోఏలు సిఐటియు లో చేరడం మంచి పరిణామం అని తెలిపారు. వారికి కనీస వేతనం 26,000 ఇవ్వాలని,ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. నామమాత్రపు వేతనాలు చెల్లిస్తూ అధిక పని భారంతో దీర్ఘకాలిక వ్యాధులకు గురవుతున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం టార్గెట్ల పేరుతో వేధించడం తగదని తెలిపారు. వేతనాలు కూడా వ్యక్తిగత అకౌంట్లోకి జమ కాకుండా ఉన్నతాధికారులు వేదించడం తగదని హితవు పలికారు. వివోఏ లకు అధికార పార్టీ నుండి వేధింపులు అధికంగా ఉన్నాయని వాటిని అరికట్టాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. పోరాటాలకు సిద్ధంగా ఉండాలని వారు సూచించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సభల కొరకు వివోఏ ల పై అధిక జనాభా తరలించాలని టార్గెట్లను పెట్టడం అరికట్టాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆశ జిల్లా అధ్యక్షురాలు లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో వైసిపి పార్టీకి మహిళలకు బుద్ధి చెప్పుతారు.

గూడూరు రూరల్ .మేజర్ న్యూస్. మహిళలను నిట్టనిలువునా మోసం చేశారని, జీతాలు పెంచమనివేడుకున్న అంగన్వాడీలపై కక్ష కట్టి ఉక్కు పాదం మోపిని జగన్ రెడ్డి ఆసరా కింద మహిళలను ఉద్ధరిస్తామనడం సిగ్గుమాలిన చర్య కాదా? అని మాజీ ఎమ్మెల్యే గూడూరు నియోజకవర్గ ఇంచార్జి పాశిం సునీల్ కుమార్ "వైకాపా ప్రభుత్వం పై మండిపడ్డారు. బుధవారం గూడూరుపట్టణంలోనితెలుగుదేశంపార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ తెలుగు దేశం ప్రభుత్వ హయాంలో చంద్ర బాబు నాయుడు ముఖ్యమంత్రిగా రాష్ట్ర వ్యాప్తంగాపొదుపుసంఘాలు పెట్టి డ్వాక్రా వ్యవస్థను ప్రతిష్ట చేస్తే దాన్ని కూకటి వేళ్ళతో పెకిలించి వేస్తున్న జగన్ రెడ్డి ఆసరా పేరుతో తానేదో పొదుపు సంఘాలను ఉద్ధరిస్తున్నట్లుగా మాట్లాడడం దెయ్యాల వేదాలు వల్లించ చందంగా ఉందని, 2019ఎన్నికల్లో అందరికీ రుణాలు మాఫీ చేస్తానని చెప్పి మహిళలు ఓట్లు దండుకొని తరువాత 2019 ఏప్రిల్ 11 నాటికి ఉన్నవారికి మాత్రమే మాఫీ చేస్తున్నాననిప్రకటనచేసిమహిళలనుమోసం చేశారని, అలాగే తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో మహిళలకు 0 వడ్డీ 5 లక్షల వరకు ఇవ్వడం జరిగిందని, పొదుపు సంఘం లో సభ్యులుగా ఉన్నవారు ప్రతి ఒక్కరికి పదివేల రూపాయలు ఇచ్చారని ఆయన గుర్తు చేశారు. చంద్రన్న పాలనలోడ్వాక్రా రుణమాఫీ, పసుపు కుంకుమ ద్వారా చంద్రన్న పాలనలో కోటిమంది మహిళలు ఒక్కొక్కరు సమానంగా రూ.20 వేలు లబ్దిపొందారు ఆయన అన్నారు. మహిళలు బ్యాంకుల నుండి తీసుకున్న రుణాలలో కేవలం 3 లక్షలకు మాత్రమే వడ్డీ రాయితీ ఇస్తున్నారని, ఈ మూడు లక్షల కి కూడా 0 వడ్డీ కేంద్రమే భారిస్తుంది తప్ప, జగన్ రెడ్డి ఇచ్చేది ఏమీ లేదని, సభలలో డబ్బాలు కట్టుకోవడం తప్ప మహిళలను ఆర్థికంగా ఆదుకునేది ఏమీ లేదని మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్



కుమార్ఎద్దేవాచేశారు.వృద్ధాప్యంలో ఆదుకుంటాయని డ్వాక్రా మహిళలు దాచుకున్న ? 2118 కోట్ల అభయహస్తం నిధులు దారి మళ్లించి వారిని నిండాముంచారని

ఇదేనా మహిళా సంక్షేమం జగన్ రెడ్డి అని పాశిం సునీల్ కుమార్ ప్రశ్నించారు.తెలుగుదేశంప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీని పక్కాగా అమలు చేసిందని, జగన్ రెడ్డి డ్వాక్రా మహిళలకు రుణమాఫీ జగన్నాటకమేనని, ఉన్నతి పథకంతో ఎస్సీ ఎస్టీ మహిళలకు చంద్రబాబు 800 కోట్లు ఇస్తే జగన్ రెడ్డి ఆ పథకాన్ని రద్దు చేసి వారికి మొండి చెయ్యి చూపారని, మద్యం నిషేధమని మహిళా ఓట్లు వేయించుకొని పిచ్చి మద్యంతో మాంగల్యాలు తెంచడమే మహిలోద్ధరణ? డ్వాక్రా నిర్వీరం చేశారని, శ్రీనిధి, ఉన్నతి, రద్దు చేశారని, ఆయన తెలిపారు .ఈ కార్యక్రమంలో నాయకులు గోను శివకుమార్, పల్లి కోటేశ్వరరావు, కస్తూరి గురవయ్య, నెలటూరు చిరంజీవి, కుంచం మల్లికార్జున్, మహా జనసేన అధ్యక్షుడు చేవూరు సురేంద్ర, వేముల సునీల్,గుండాల సందీప్, ఎల్లసిరి నాగార్జున,తూపిలి చందు అల్లం వెంకట సాయి, మహిళలు గుండాల భారతి ,దాసరి శైలజ,నేలటూరు సుప్రజ తదితరులు పాల్గొన్నారు.

## విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన కానిస్టేబుల్ కుటుంబానికి ఆర్థిక సహాయం.



నెల్లూరు క్రైమ్ మేజర్ న్యూస్:విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన కానిస్టేబుల్ కుటుంబానికి ఆర్థిక సహాయం 2009 బ్యాచ్ తోటి పోలీసులు, సహోద్యోగులు స్పందించి ఆదుకోవడం అభినందనీయమని జిల్లా ఎస్పీ తిరుమలేశ్వర్ రెడ్డి తెలిపారు.సంతపేట పోలీస్ స్టేషన్ నందు పి .సి-2639 రవి విధులు నిర్వహిస్తూ అకాల మరణం చెందారు.

రెండు లక్షల ఒక వేయి నగదును ఫిక్సడ్ డిపాజిట్ చేసి బాండులను కానిస్టేబుల్ భార్య శిరీష కి జిల్లా ఎస్పీ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డాక్టర్ కె. తిరుమలేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ అకాల మరణం చెందిన తమ సహోద్యోగి యొక్క కుటుంబానికి సహాయం అందించాలనే 2009 బ్యాచ్, సహోద్యోగులు సంకల్పం,వారి సేవా దృక్పథం ఎంతో గొప్పదన్నారు.ఇదే ఐక్యతను,ఉదారతను భవిష్యత్తులో కూడా కొనసాగిస్తారని ఆశిస్తూ, 2009 బ్యాచ్ సిబ్బందిని, అదే విధంగా కానిస్టేబుల్ రవి కుటుంబానికి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ తోడుగా, అండగా ఉంటుందని, వారికి శాఖాపరంగా రావలసిన అన్ని బెనిఫిట్లను అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్), పోలీసులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం

నెల్లూరు కలెక్టరేట్ (మేజర్ న్యూస్)నెల్లూరు నగరంలోని విద్యుత్ శాఖ కార్యాలయంలోనీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టౌన్ ఛాంబర్ లో సూపరింటెండింగ్ ఇంజనీర్ వి.విజయన్ నెల్లూరు టౌన్ డివిజన్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్.ఈ. మాట్లాడుతూ వేసవి సమీపిస్తోందని కావున విద్యుత్ డిమాండ్ ఎక్కువుగా పెరుగుతుందన్నారు. ప్రతి అసిస్టెంట్ ఇంజనీర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ప్రతి వినియోగదారుని మెరుగైన విద్యుత్ ను అందించాలని తెలిపారు. ట్రాన్స్ఫార్మర్స్ మెయింటనెన్స్ తప్పనిసరిగా చేయాలని తెలిపారు.అంతరాయలు లేకుండా చూడాలని తెలిపారు. ప్రతి అంతరాయాన్ని ఉర్జా మిత్ర లో పొందుపరచాలని తెలిపారు. వినియోగదారుని అంతరాయం ముందే తెలిసే విధంగా ఉండాలని తెలిపారు.

ఈ నెల 29 నుండి ఫిబ్రవరి 1 వ తేదీ వరకు విశాఖపట్నం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రజాభిప్రాయ సేకరణ కు అన్ని సిద్ధం చేసుకోవాలని తెలిపారు. ప్రజాభిప్రాయ సేకరణ ఏపీఈఆర్సి చైర్మన్ జస్టిస్ సీవీ నాగార్జున రెడ్డి



ఆధ్వర్యంలో సభ్యులు ఠాకూర్ రామ సింగ్, వెంకట రామారెడ్డి గారు మరియు అధికారులు పాల్గొంటారన్నారు. ఈ సమావేశంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టౌన్ శ్రీ ఏ. సోమశేఖర్ రెడ్డి గారు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ శ్రీధర్,కిరణ్ , అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్ శ్రీలత మరియ అసిస్టెంట్ ఇంజనీర్స్ పాల్గొన్నారు.

# బాధ్యతలు స్వీకరించిన సెబ్ సీఐ శ్రీనివాసులు



**వాకాడు మేజర్ న్యూస్** వాకాడు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా దేవర. శ్రీనివాసులు బుధవారం బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా శ్రీనివాసులు స్థానిక విలేకరులతో మాట్లాడుతూవాకాడు సర్కిల్ పరిధిలోని కోట, వాకాడు, చిట్టమూరు మండలాల్లో మద్యం బెల్ట్ షాపులు అరికట్టడమే తన లక్ష్యం అన్నారు.ముఖ్యంగా మదకద్రవ్యలపై ప్రత్యేక దృష్టి పెడతానన్నారు, అదేవిధంగా కోడిపందాలు, పేకాట స్థావరాలపై నిఘా ఉంచుతానన్నారు, ప్రభుత్వం నిబంధనలు ప్రకారము అక్రమంగా ఇసుక తీసుకెళ్లిన తమకు సమాచారం అందించాలని ఆయా ప్రాంతాల స్థానికులను సిఐ శ్రీనివాసులు కోరారు.ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసులు, కానిస్టేబుల్స్ రవికుమార్, కుమార్, కృష్ణ, తదితరులు ఉన్నారు.

## రాజ్యసభ సభ్యులు హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దర్శనం





**వింజమూరు మేజర్ న్యూస్** అరుణాచల్ ప్రదేశ్ రాజ్యసభ సభ్యులు అయినటువంటి నాభం రేబియా శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప స్వామి ఆలయాన్ని సందర్శించడం సందర్శించారు ముందుగా ఆలయ అర్చకులు పూర్ణకుంభ స్వాగతాన్నీ ఏర్పాటు చేశారు. ఆలయ కట్టడాన్ని ప్రాముఖ్యతను ఆలయ కమిటీ వారిని అడిగి తెలుసుకున్నారు. ఆలయాన్ని చాలా అద్భుతంగా నిర్మించారు అని కమిటీ వారిని ప్రశంసించారు. తదుపరి ఆలయం కమిటీ వారు అతిధులను శాలువాతో పూలమాలతో సత్కరించారు. పై కార్యక్రమంలో కమిటీ సభ్యులు వసంతరావు కృష్ణ మాల కొండారెడ్డి శ్రీను ప్రసాద్ స్వామి రామిరెడ్డి రమేష్ ఉదయగిరి కన్వీనర్ కదిరి వెంకట రంగారావు గుణ్ణం ప్రసాద్ రెడ్డి అన్నపురెడ్డి మురళీధర్ రెడ్డి లెక్కమలేని రాజేష్ నాయుడు తదితరులు పాల్గొనిరి.

## మాజీ సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన ....... నేదురమల్లి రాజ్యలక్ష్మి



**దక్కిలి మేజర్ న్యూస్ :** దక్కిలి మండలం లింగసముద్రం పంచాయతీ మాజీ సర్పంచ్ మోరవనేని. రమణయ్య సతీమణి సరోజనమ్మ ఇటీవల మరణించారు. సమాచారం తెలుసుకున్న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి నేదురుమల్లి రాజ్యలక్ష్మి బుధవారం సాయంత్రం చాకలపల్లి గ్రామానికి విచ్చేశారు. ఈ సందర్భంగా దివంగత సరోజనమ్మ చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. మాజీ సర్పంచ్ మోరవనేని రమణయ్యను వారి కుటుంబ సభ్యులను ఓదార్చరు. ఈ సందర్భంగా రాజ్యలక్ష్మి మాట్లాడుతూ రమణయ్య కుటుంబంతో నేదురామల్లి జనార్దన్ రెడ్డి నుండి ఇప్పటికీ అనుబంధం ఉందని వారు వారి కుటుంబం పై మాకు ప్రత్యేక అభిమానం గౌరవం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట వేముల మల్లికార్జున్, నర్రవుల. వేణుగోపాల్ నాయుడు, ఆదిరెడ్డి మల్లికార్జన్ రెడ్డి, గోవర్ధన్ నాయుడు, కృష్ణయ్య, పార్టీ నాయకులు ఉన్నారు.

**నెల్లూరు మేజర్ న్యూస్** జనసేన కట్టె కాలే వరకూ కళ్యాణ్ తోనే తల తెగినా నీ దగ్గర నుంచి పక్కకు పోనని జానీ అన్ని వర్గాల వారికి రాజ్యాధికారం అందే విధంగా ప్రయత్నిస్తాం తోడు ఉండమని పవన్ కళ్యాణ్ నీ ఈ రోజు మంగళగిరి జనసేన పార్టీ కార్యాలయంలో ప్రముఖ పాన్ ఇండియా కొరియోగ్రాఫర్ జానీ బాయ్ ని జనసేన పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించిన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కామన్ మెన్ ప్రొటెక్షన్ ఫోర్స్ నుంచి పవన్ కళ్యాణ్ తోడున్నాను...ఇక నుంచీ జనసేన పార్టీకి ఆశయాలకు అనుగుణంగా నేను కూడా ఆయన వెనుక నడుస్తానంటూ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ని కలిసి రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కీలక పాత్ర పోషించే విధంగా జనసేన పార్టీలో చేరారు ఫలానా వర్గానికి పలానా కులానికి కాకుండా అన్ని వర్గాలకు రాజ్యాధికారం అదే విధంగా పోరాడుతాం పోరాట పటిమ కలిగి ఉన్న జానీ బాయ్ ఏ స్థానం నుంచి ఎక్కడికి వెళ్లడం అందరికీ తెలిసిందే



ఉన్న ఫలాన నాయకుడు నాయకుడిగా చేయకపోయినా భవిష్యత్తులో మంచి నాయకున్ని తయారు చేస్తానని పవన్ కళ్యాణ్ చెప్పారు

## ఆడుదాం ఆంధ్ర నియోజకవర్గ స్థాయి పోటీలు ప్రారంభం





**వింజమూరు మేజర్ న్యూస్** వింజమూరులోని బాలుర ఉన్నత పాఠశాలలో బుధవారం ఆడుదాం ఆంధ్ర నియోజకవర్గస్థాయి పోటీలు ప్రారంభమయ్యాయి ఉదయగిరి వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి నెల్లూరు జడ్పీ సీఈవో చిరంజీవి లచే ఈ పోటీలను ప్రారంభింపజేశారు మొదటి రోజు వాలీబాల్ క్రికెట్ అంశాలలో పోటీలు జరిగాయి బుధవారం జరిగిన వాలీబాల్ బాలుర బాలికల టీములలోవిజేత అయినా వారి వివరాలు బాలికల టీంలో మొదటి బహుమతి వింజమూరు రెండవ బహుమతి కొండాపురం మూడవ బహుమతి కలిగిరి టీములు గెలుచుకున్నాయి అలాగే బాలుర టీములలో మొదటి బహుమతి సీతారాంపురం రెండవ బహుమతి కలిగిరి మూడవ బహుమతి జలదంకి టీములు సాధించుకున్నాయి క్రికెట్ పోటీలు గురువారం సెమీఫైనల్స్ ఫైనల్స్ జరుగుతాయని పిడిఎన్ ప్రభాకర్ రెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ రేవునూరి శ్రీనివాసన్ రెడ్డి జడ్పిటిసి సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి సర్పంచి ఎన్ సుజన దుత్తలూరు జడ్పిటిసి సభ్యురాలు లెక్కల లక్ష్మీకాంతమ్మ యువ నాయకులు మేకపాటి అభినవరెడ్డి జిల్లా కేంద్ర బ్యాంక్ డైరెక్టర్ మద్దూరు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి సొసైటీ చైర్మన్ మలిరెడ్డి విజయ్ కుమార్ రెడ్డి గణపం రమేష్ రెడ్డి సూరం వినోద్ రెడ్డి మద్దూరి చంద్రశేఖర్ రెడ్డి ఆనంగి రాజేష్ స్థానిక ఎంపీడీవో రాజేష్ బాబు వరికుంటపాడు ఎంపీడీవో శ్రీదేవి ఉదయగిరి ఎంపీడీవో వెంగమ్మ దుత్తలూరు ఎంపీడీవో సాయిప్రసాద్ కొండాపురం ఎంపీడీవో శేష సాయి ప్రధానోపాధ్యాయులు సిహెచ్ మాలకొండయ్య పిడి తిరుపాల్రెడ్డి పీఈటీలు మాచర్ల వి కృష్ణ జమీరు అంజన్న తదితరులు పాల్గొన్నారు

## మాజీ సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన ....... నేదురమల్లి రాజ్యలక్ష్మి

**దక్కిలి మేజర్ న్యూస్ :** ద క్కిలి మండలం లింగసముద్రం పంచాయతీ మాజీ సర్పంచ్ మోరవనేని. రమణయ్య సతీమణి సరోజనమ్మ ఇటీవల మరణించారు. సమాచారం తెలుసుకున్న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి నేదురుమల్లి రాజ్యలక్ష్మి బుధవారం సాయంత్రం చాకలపల్లి గ్రామానికి విచ్చేశారు. ఈ సందర్భంగా దివంగత సరోజనమ్మ చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. మాజీ సర్పంచ్ మోరవనేని రమణయ్యను వారి కుటుంబ సభ్యులను ఓదార్చరు. ఈ సందర్భంగా రాజ్యలక్ష్మి మాట్లాడుతూ రమణయ్య కుటుంబంతో నేదురామల్లి జనార్దన్ రెడ్డి నుండి ఇప్పటికీ అనుబంధం ఉందని వారు వారి కుటుంబం పై మాకు ప్రత్యేక అభిమానం గౌరవం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట వేముల



మల్లికార్జున్, నర్రవుల. వేణుగోపాల్ నాయుడు, ఆదిరెడ్డి మల్లికార్జన్ రెడ్డి, గోవర్ధన్ నాయుడు, కృష్ణయ్య, పార్టీ నాయకులు ఉన్నారు.

# కంటైనర్ కార్గో ఎంప్లాయిస్ ఉద్యమం విజయవంతం అవుతుందా.

### కార్మికులు కలిసి వచ్చేనా.

**ముత్తుకూరు ,జనవరి 23 (మేజర్ న్యూస్)** అదా నీ కృష్ణపట్నం పోర్ట్ నందు ఉన్నటువంటి కంటైనర్ టెర్మినల్ విభాగం తరలిపోతుందంటూ కంటైనర్ కార్గో ఎంప్లాయిస్ యూనియన్ చేస్తున్న ఉద్యమం సక్సెస్ అవుతుందా లేదా అనేది ప్రశ్నార్థకం కానుంది. కంటైనర్ టెర్మినల్ నందు వేలాదిమంది వివిధ కోణాల్లో పనిచేస్తున్నారు. కృష్ణపట్నం పోర్ట్ కేంద్రంగా సుమారు పదివేల మంది కార్మికులు ప్రత్యక్షంగా పరోక్షంగా జీవనం సాగిస్తున్న నేపథ్యంలో ఈ కంటైనర్ టెర్మినల్ ఇతర రాష్ట్రానికి తరలిపోతుందన్న విషయం గుర్తించిన కార్మికులు ఉద్యమం బాట పట్టారు. ఈ నేపథ్యంలో కంటైనర్ కార్గో ఎంప్లాయిస్ యూనియన్ ఉద్యమానికి శ్రీకారం చుట్టింది. బుధవారం గోపాలపురం కేంద్రంగా ఎంప్లాయిస్ లందరూ కీలకమైన సమావేశాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఈ సమావేశానికి స్వల్పంగా కార్మికులు ఉద్యోగస్తులు హాజరయ్యారు. కంటైనర్ టెర్మినల్ ఇతర పోర్టులకు వెళ్ళిపోకుండా కాపాడుకోవాలని ఆదిశగా కృష్ణపట్నం పోర్టు యాజమాన్యం చర్య తీసుకోవాలని తీర్మానాలు చేసుకున్నారు. అయితే కార్మికులందరూ కలిసి వస్తారా లేదా అనేది



కాలమే నిర్ణయించాలి. ఒకప్పుడు కృష్ణపట్నం పోర్టు పరిధిలో ఉద్యమాలు పెద్ద ఎత్తున జరిగేవి. ఇప్పుడు అలాంటి పరిస్థితి లేదు. ఈ ఉద్యమానికి కొన్ని రాజకీయ పార్టీలు సంఘీభావం తెలుపుతున్నప్పటికీ ఎంత మేరకు సహకారం అందిస్తాయి అనేది అర్థం కాకుండా ఉంది. కంటైనర్ టెర్మినల్ ను సంరక్షించాలని కంటైనర్ కార్గో ఎంప్లాయిస్ జిల్లా ప్రభుత్వ శాఖ అధికారులకు వినతి పత్రాలు ఇచ్చింది. అదే విధంగా ఈ సమావేశంలో జనసేన పార్టీ నాయకులు సురేష్ బాబు పాల్గొని సంఘీభావం తెలిపారు. మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిని కలిసి వినతి పత్రాలు ఇచ్చారు. కంటైనర్ టెర్మినల్ కాపాడే ప్రయత్నంలో ఈ ఉద్యమం సక్సెస్ అవుతుందన్న భావన కనబడడం లేదు.

## ఫిబ్రవరి 10న నవోదయ ప్రవేశ పరీక్ష

**మర్రిపాడు మేజర్ న్యూస్:** జిల్లాలోని మర్రిపాడు మండలం కృష్ణాపురం జవహర్ నవోదయ విద్యాలయంలో 2024-25 విద్యా సంవత్సరమునకు సంబంధించి 9 మరియు 11వ తరగతిలో ఖాళీగా ఉన్న సీట్లకు గాను ఫిబ్రవరి 10వ తేదీ ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు విద్యాలయ ప్రిన్సిపల్ శ్రీనివాసరావు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ ప్రవేశ పరీక్ష జవహర్ నవోదయ విద్యాలయం కృష్ణాపురం మరియు ఉదయగిరి దుత్తలూరు నందిపాడు ప్రభుత్వ పాఠశాల నందు జరపబడుతున్నాయన్నారు. అందువలన ఈ ప్రవేశపరచు హాజరవుతున్న విద్యార్థినీ విద్యార్థులు సంబంధించిన హాల్ టికెట్లను ఆన్లైన్లో www.navo-daya.gov.in అనే వెబ్సైట్ ద్వారా అభ్యర్థి యొక్క రిజిస్ట్రేషన్ నెంబరు మరియు పుట్టిన తేదీని ఉపయోగించి డౌన్లోడ్ చేసుకోవచ్చు అన్నారు. ఈ పరీక్ష ఉదయం 11 గంటల నుండి 1.30 గంటల వరకు జరుగుతుందన్నారు. మిగతా వివరములు కొరకు 8985007588, 8106898817, 9493514644 నంబర్లను సంప్రదించవచ్చునన్నారు.

## సీఎం జగన్ మోహన్ రెడ్డిని ను కలిసిన జగనన్న సేవా సమితి అధ్యక్షులు. మహేంద్ర రెడ్డి.



**గూడూరు రూరల్ .మేజర్ న్యూస్.** సీఎం జగన్ మోహన్ రెడ్డిని బుధవారం తిరుపతిలోని రేణిగుంట విమానాశ్రయంలో జగనన్న సేవా సమితి అధ్యక్షులు ఊటుకూరు మహేంద్ర రెడ్డి, జడ్పిటిసి సభ్యురాలు ఊటుకూరు యామిని రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించి ఘన స్వాగతం పలికారు. సీఎం జగన్మోహన్ రెడ్డి వారితో ముచ్చటిస్తూ ఏం మహేంద్ర రెడ్డి, యామిని రెడ్డి ఎలా ఉన్నారు. గూడూరు ఎలా ఉందంటూ ఆయన అడిగి తెలుసుకున్నారు. బాగున్నాం సార్ గూడూరు బాగుంది సార్ అంటూ ఆయన కు తెలిపారు. ఈసారి ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని గూడూరు నియోజకవర్గంలో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈసారి కచ్చితంగా వైకాపా ఘనవిజయం సాధిస్తుందని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని ఆయన తెలియజేశారు.

## సచివాలయాల ద్వారా భూముల రిజిస్ట్రేషన్ లను వేగవంతం చేస్తాం సబ్ రిజిస్ట్రార్ ఏ ఈ ప్రవీణా దేవి



**కోట, మేజర్ న్యూస్** ఆన్లైన్ విధానంలో సచివాలయాల ద్వారా భూముల రిజిస్ట్రేషన్ లను వేగవంతం చేస్తామని కోట సబ్ రిజిస్ట్రార్ ఏఈ ప్రవీణా దేవి తెలిపారు. బుధవారం కోట, వాకాడు, చిట్టమూరు, చిల్లకూరు మండలాలకు చెందిన వీఆర్వోలు, పంచాయితీ సెక్రటరీలు, డిజిటల్ అసిస్టెంట్లు కు కోట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఏఈ ప్రవీణా దేవి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ రిజిస్ట్రార్ ప్రవీణా దేవి మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని రకాల రిజిస్ట్రేషన్ సేవలను ప్రజలకు అందించేందుకు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియకు సంబంధించిన సాఫ్ట్వేర్ను కంప్యూటర్లో ఇన్స్టాల్ చేయడం జరిగిందని, ఎంపిక చేసిన గ్రామ సచివాలయాల్లో పూర్తిస్థాయిలో రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేపడు తున్నామని సబ్ రిజిస్ట్రార్ ప్రవీణా దేవి తెలిపారు. ఈ కార్యక్రమంలో కోట, వాకాడు, చిట్టమూరు ,చిల్లకూరు వీఆర్వోలు, పంచాయతీ సెక్రటరీలు ,డిజిటల్ అసిస్టెంట్లు ,కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నోరు లేని మూగజీవాల పట్ల ప్రేమాభిమానాలు కలిగి ఉండాలి




### ... పూస సామాజిక శాఖ జాయింట్ డైరెక్టర్ మహేశ్వరుడు

**నెల్లూరు కలెక్టరేట్ ( మేజర్ న్యూస్)** జంతు సంక్షేమాన్ని సామాజిక బాధ్యతగా భావించి, నోరులేని మూగజీవాల పట్ల ప్రతి ఒక్కరూ ప్రేమాభిమానాలు కలిగి వుండాలని పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ మహేశ్వరుడు పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం నెల్లూరు రైల్వే ఫీడర్స్ రోడ్ లోని పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో జంతు హింస నివారణ సంస్థ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ డైరెక్టర్ మహేశ్వరుడు మాట్లాడుతూ ఈనెల 14 నుంచి 30 వరకు జంతు సంక్షేమ పక్షోత్సవాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పశుపక్షాదుల పట్ల మానవీయ కోణంలో వ్యవహరించాలని, వాటిని హింసించడం చట్టరీత్యా నేరమన్నారు. పశువులను సురక్షితంగా శ్వాస ఆడే విధంగా వాహనాల్లో రవాణా చేయాలని, మేత, తాగునీరు ఉండేలా కనీస జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రోడ్లపైకి పశువులను వదలడం వలన ప్రమాదాలు జరుగుతున్నాయని, పశుయజమానులు తమ సంరక్షణలోనే పశువులను ఉంచుకోవాలని సూచించారు. కుక్కల బెడద ఎక్కువగా ఉన్నప్పుడు మున్సిపాలిటీ వారు సురక్షితంగా వాటికి ఆపరేషన్లు చేసి వదిలిపెట్టేలా చర్యలు చేపట్టాలని కోరారు. పశుపక్షాల మనుగడకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా వాటిని ఆదరించాలని, నోరులేని మూగజీవాల పట్ల పిల్లల్లో ప్రేమాభిమానాలు కలిగేలా చిన్నప్పటినుంచే అవగాహన కల్పించాలని సూచించారు. కమిటీ సభ్యులందరూ పశుపక్షాదులను రక్షించేందుకు తమ వంతు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

అనంతరం జంతు సంక్షేమ పక్షోత్సవాల కరపత్రాలను కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు క్రైమ్ డిఎస్పి శివాజీ రాజు, డిప్యూటీ డీఈవో లక్ష్మి, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ మురళీమోహన్, డాక్టర్ మధులత, డాక్టర్ యశోద, డాక్టర్ జయచంద్ర, ఉమాదేవి, డాక్టర్ కన్నన్, డాక్టర్ మాలకొండయ్య, జయ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మేకపాటికి యువజన విభాగం ఘనస్వాగతం భారీ బైక్ ర్యాలీ



**చేజర్ల,మేజర్ న్యూస్:** చేజర్ల మండల పర్యటనకు విచ్చేసిన ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డికి యువజన విభాగం ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. యువజన విభాగం ఆధ్వర్యంలో వందలాది బైకుల్లో పార్టీ జెండాలతో యువ నాయకులు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి, జగన్ మోహన్ రెడ్డి, మేకపాటి విక్రమ్ రెడ్డికి జయహో నినాదాలు చేస్తూ ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. చేజర్లకు నాలుగు కిలోమీటర్ల దూరంలోని తిమ్మాయపాళెం వద్ద యువజన విభాగం బైక్ ర్యాలీని చూసి యువతను ప్రోత్సహించేందుకు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి స్వయంగా బైక్ నడిపి వారిన ఉత్సాహపరిచారు. తిమ్మాయపాళెం నుండి బయలుదేరిన బైక్ ర్యాలీ చేజర్ల మండల కార్యాలయం వరకు సాగింది. పార్టీకి యువతే వెన్నుముక అని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సారధ్యంలో యువజన విభాగంతో పార్టీ పటిష్టంగా ఉందని పేర్కొన్నారు. తనకు ఘన స్వాగతం పలికిన యువజన విభాగం నాయకులకు మరియు ప్రత్యేకంగా తూమాటి వంశీ కృష్ణా రెడ్డి కి ఎమ్మెల్యే మేకపాటి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# జగన్నన చెప్పాడంటే చేస్తాడంతే.... : ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి

### : నియోజకవర్గానికి రూ.115 కోట్ల వైఎస్సార్ ఆసరా నగదు
### : అభివృద్ధి కోసమే సంక్షేమ పథకాలు
### : చేజర్ల వైఎస్సార్ నాల్గవ విడత పంపిణీలో ఎమ్మెల్యే మేకపాటి




**చేజర్ల, మేజర్ న్యూస్:** జగనన్న ఒక మాట ప్రజలకు చేస్తానని చెబితే అది ఎంత కష్టమైనా, ఎంత భారమైనా తప్పకుండా నెరవేరుస్తారని, 2019 వరకు అక్కచెల్లెమ్మలకు ఇచ్చిన మాట ప్రకారం వైఎస్సార్ ఆసరాను ప్రతి సంవత్సరం అందచేస్తూ ఈ సంవత్సరం వరుసగా నాల్గవ విడత అందచేసి మాట నిలబెట్టుకున్నారని ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రమైన చేజర్లలో వైఎస్సార్ ఆసరా నాల్గవ విడత పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుత సంక్షేమ ప్రధాత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చిత్రపటానికి ప్రజాప్రతినిధులు, నాయకులు, మహిళలతో కలసి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ ఐదేళ్ల పాలనలో కోవిడ్ తో రెండేళ్లు రాష్ట్రానికి ఎటువంటి ఆదాయం లేకపోయిన ముఖ్యమంత్రి జగనన్న పేదలకు ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాలను అమలు చేశారని, వైఎస్సార్ ఆసరా కింద రాష్ట్ర వ్యాప్తంగా రూ. 25వేల కోట్లను అందించారన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలోని అక్కచెల్లెమ్మల కోసం రూ. 115 కోట్లను అందచేసి వారిని ఆర్థికాభివృద్ధి దిశగా ప్రోత్సహించారని పేర్కొన్నారు. అక్కచెల్లెమ్మలకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్న ముఖ్యమంత్రి చేస్తున్న సంక్షేమ పథకాలకు ప్రతిపక్ష పార్టీలు ఎన్నో వ్యంగ్య అర్థాలు తీసి హేళన చేశాయని, నాలుగు సంవత్సరాల పాటు ఇలాగే మాట్లాడుతూ ఇష్టారీతిన వ్యవహరించారని అన్నారు. సంక్షేమ పథకాలు అమలు చేస్తే మన రాష్ట్రం మరో శ్రీలంక అవుతుందంటూ ప్రచారాలు సాగించారని, అయితే ఇప్పుడు అలాంటి సంక్షేమ పథకాలు మరింతగా తాము అమలు చేస్తామంటూ మెనిఫెస్టోల్లో చెబుతున్నారని, ఇలాంటి వారి మాటలు మీరు విశ్వసిస్తారా అని ప్రశ్నించారు. మేము అమలు చేస్తే శ్రీలంక అవుతుందన్న మీరు ఎలా చేస్తారని ప్రశ్నిస్తే సంపద సృష్టించడం తెలుసునన్నట్లు మాట్లాడుతున్నారని అన్నారు. గతంలో అమరావతి పేరుతో, మరెన్నో కార్యక్రమాలతో వారి అభివృద్ధినే చూసుకుని ప్రజలసంక్షేమాన్ని మరవడంతోనే ప్రజలంతా ముఖ్యమంత్రిగా జగనన్నను గెలిపించుకున్నారని, మళ్లీ ప్రజలందరి ఆశీస్సులతో 175కు 175 స్థానాల్లో వైఎస్సార్సీపీ అభ్యర్థులు విజయం సాధిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమములో మండల అధ్యక్షులు తూమాటి విజయభాస్కర్ రెడ్డి,జేసీఎస్ కన్వీనర్ బాలగంగాధర్ రెడ్డి, జెడ్ పీటీసీ పీర్ల పార్థ సారధి, జిల్లా ప్రదాన కార్యదర్శి బాలి రెడ్డి సుధాకర్ రెడ్డి, పలు గ్రామాల సర్పంచులు, ఎం పి టి సి లు, ఎ పి ఎం సుజీవని, తహశీల్దార్ కృష్ణ మండల స్థాయి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## సీఎం జగన్ మోహన్ రెడ్డి నీ కలిసిన ఎమ్మెల్సీ బల్లి .



గూడూరు రూరల్. మేజర్ న్యూస్.సీఎం జగన్మోహన్ రెడ్డిని తిరుపతిలోని రేణిగుంట విమానాశ్రయంలో బుధవారం ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్ చక్రవర్తి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛంఅందజేసిశాలువాలతో ఘనంగా సన్మానించి ఘన స్వాగతం పలికారు . ఆయన కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఆయన ఎలా ఉన్నారు అని అడిగి తెలుసుకున్నారు. రానున్న ఎన్నికల్లో గూడూరు నియోజకవర్గాన్ని భారీ మెజార్టీతో గెలిపించాలని సీఎం జగన్ మోహన్ రెడ్డి తెలిపారు. గూడూరు నియోజకవర్గాన్ని భారీ మెజార్టీతో గెలిపించి గిఫ్ట్ గా అందజేస్తామని తెలియజేశారు.

సూర్య

గురువారం 25 జనవరి 2024

# ఆడుదాం ఆంధ్ర క్రీడల కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే రామిరెడ్డి.





**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర కార్యక్రమానికి బుధవారం స్థానిక జడ్పీ మైదానంలో ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, ఈ కార్యక్రమాన్ని ఈరోజు ఇంత ఘనంగా నిర్వహించుటకు స్కూల్ ప్రిన్సిపల్ ఫిజికల్ డైరెక్టర్స్ అందరిని ఆయన అభినందించారు. ఈ ఆడుదాం ఆంధ్ర క్రీడలు కు యొక్క ముఖ్య ఉద్దేశం కావలి నియోజకవర్గ స్థాయిలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలో ఉన్న యువకులు వారి ప్రతిభను వారు నిరూపించేందుకు ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టారని ప్రతి ఒక్కరు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఈ పోటీలలో మంచి ప్రతిభను సాధించి ఉన్నత శిఖరాలు అందుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే తో పాటు కావలి ఆర్డిఓ సీనా నాయక్ మున్సిపల్ కమిషనర్ జి శ్రావణ్ కుమార్ ఎమ్మార్వోలు తదితరులు పాల్గొన్నారు.

# వైయస్సార్ ఆసరా నాలుగో విడత కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి.





**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం నాలుగో విడత వైయస్సార్ ఆసరా కార్యక్రమాన్ని ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజ్యసభ సభ్యులబీదా మస్తాన్ రావు కావలి నియోజకవర్గం పరిశీలకులు కుప్పం ప్రసాద్ పాల్గొన్నారు. ఈ ఆసరా పథకం ద్వారా నా నాలుగో విడతగా 7894 లక్షలఅక్క, చెల్లెమ్మలకు 25. 571 కోట్ల చెక్కును మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పొదుపు సంఘాల మహిళలకు అందజేశారు. ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ,రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పొదుపు మహిళలకు 2019 ఏప్రిల్ నాటిక తీసుకున్న రుణాలు మొత్తం నాలుగు విడతలుగా ప్రభుత్వమే తీర్చే విధంగా వైయస్సార్ ఆసరా పథకాన్ని చేపట్టారని అందులో నాలుగో విడతగా 25.70 కోట్ల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు అని తెలిపారు. పాత బకాయిలు అన్నీ కూడా వడ్డీతో సహా అందించడం వల్ల మహిళా సంఘాలు అన్ని ఆర్థికంగా బలోపేతమై వారు ఆర్థికంగా అభివృద్ధి చెంది తమ కుటుంబ అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి తెలిపారు. ప్రతి ఒక్క మహిళ కూడా పొదుపు చేసుకున్నందుకు ఆ సంఘాల ద్వారా మంచి రేటింగ్ కూడా జరిగి బ్యాంకు నుండి మరింత ఎక్కువ రుణం పొందేందుకు అవకాశం ఉందని తెలిపారు. నియోజకవర్గం లోని అన్ని మహిళా సంఘాలకు ఆయన అభినందనలు తెలిపారు. సీఎం జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీలను నెరవేర్చినట్లు తెలిపారు. అనంతరం ఆసరా చెక్కు నమూనాను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శీనా నాయక్ మున్సిపల్ కమిషనర్ కిరణ్, మెప్త పిడి రవీంద్రబాబు వైయస్సార్ ఆసరా ఏరియా కోఆర్డినేటర్ మధుసూదన్, వైఎస్ఆర్సిపి పట్టణ అధ్యక్షుడు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి , ప్రసాద్ యాదవ్, జడ్పిటిసి జంపాని రాఘవులు,జెనిగర్ల మహేంద్రయాదవ్, సుధీర్ నాయుడు, మాజీ కౌన్సిలర్లు తదితరులు పొదుపు మహిళలు పాల్గొన్నారు.

# కావలి డిపోలో ఘనంగా డ్రైవర్స్ డే.

## కార్మికులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాను. ఎమ్మెల్యే రామిరెడ్డి.



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో బుధవారం ఆర్టీసీ బస్టాండ్ గ్యారేజీలు డ్రైవర్స్ డే ను ఘనంగా నిర్వహించారు.ఇందనపొదుపులోనూ, ప్రమాదరహిత డ్రైవింగ్ లోను కావలి డిపోకు రాష్ట్రస్థాయిలో గుర్తింపు తెచ్చిన కావలి డిపో డ్రైవర్లు, ఇతర సిబ్బంది తనకెంతో గర్వకారణమని కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా బుధవారం ఎపియస్ ఆర్టీసీ కావలి డిపో గ్యారేజ్ లో డ్రైవర్స్ డే ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా శాసన సభ్యులు ప్రతాప్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కుప్పం ప్రసాద్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యం యల్ ఏ మాట్లాడుతూ, వందలాది కిలోమీటర్లు బస్సును నడుపుతూ, ప్రయాణికులను క్షేమంగా గమ్యస్థానం చేరుస్తున్న డ్రైవర్ల పట్ల సానుభూతి, కృతజ్ఞత కలిగివుండాలని ఆయన అన్నారు. గౌరవ ముఖ్యమంత్రి జగనన్న ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తింపు కలుగజేయడం చారిత్రాత్మక నిర్ణయమని పేర్కొన్నారు.కావలి డిపో డ్రైవర్లు ప్రతీ సంవత్సరం ప్రమాదరహిత డ్రైవింగ్ మరియు ఇందనపొదుపులో అవార్డులు సాధించిన వార్తలు తనకు ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందని తెలిపారు. కావలిడిపో సిబ్బందికి అన్నీ వేళలా, అన్నీ అవసరాలలోనూ అండగా ఉంటానని అన్నారు.ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కావలి డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు మాట్లాడుతూ, ఇటీవల కావలి పట్టణంలో డ్రైవర్ పై దాడి జరిగినప్పుడు శాసనసభ్యులు ప్రతాప్ కుమార్ రెడ్డి చూపిన చొరవ కారణంగా నిందితులు వెంటనే బందించబడ్డారని అన్నారు. యం యల్ ఏ సూచనలతో అధికంగా స్కూల్ బస్సులు నడుపుతున్నామని వివరించారు.ఈ కార్యక్రమంలో అత్యధిక ఇందన పొదుపు సాధించిన 25 మంది డ్రైవర్లను ప్రశంసపత్రం, శాలువాలతో ఘనంగా సత్కరించారు.శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డిని పలు కార్మికసంఘాల నాయకులు సత్కరించారు.

# డివిఎస్ కళాశాలలో క్యాంపస్ ఎంపికలు.




**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో మద్దురుపాడులో ఉన్న డి బి ఎస్ కళాశాల ఆవరణంలో బెంగళూరుకు చెందిన ప్రముఖ ఐటీ కంపెనీ వారు నిర్వహించిన క్యాంపస్ ఎంపికలో డివిఎస్ కళాశాల నుండి మూడు రౌండ్ల పరీక్షల్లో 50 మంది నాలుగో సంవత్సరం విద్యార్థులు పాల్గొనగా 30 మంది విద్యార్థులు ఈ క్యాంపులో ఎంపికయ్యారని అకాడమీ హెచ్ఆర్ నవీన్ తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు తగిన శిక్షణను అందించి మంచి వార్షిక వేతనముతో ఉత్తమ యువ సాఫ్ట్వేర్లుగా తయారు చేస్తామని వారు తెలిపారు. ఈ సందర్భంగా డిపిఎస్ కళాశాల కరస్పాండెంట్ దాంశెట్టి సుధీర్ నాయుడు మాట్లాడుతూ, విద్యతోపాటు ఉద్యోగ కల్పన డిపిఎస్కే సాధ్యమని తెలిపారు. డిబిఎస్ లో జరిగే ఉద్యోగ ఎంపికలో 30 మంది విద్యార్థులకు ఉద్యోగ అవకాశము రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. డిపిఎస్ కళాశాలలో చదివిన ప్రతి విద్యార్థికి ఉద్యోగ కల్పనే లక్ష్యంగా కళాశాల పనిచేస్తుందని, ఈ అవకాశాన్ని విద్యార్థులు వినియోగించుకొని బంగారు భవిష్యత్తుకు బాట వేసుకోవాలని తెలిపారు. ఎంపికైన విద్యార్థులను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టీవీ రావు, ఏవోజి రమేష్ బాబు ప్లేస్మెంట్ ఆఫీసర్ జి సురేష్ కుమార్, కళాశాల హెచ్ ఓ డి సుజల, డాక్టర్ శ్రీలత, ఎన్వి కిషోర్ ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

# మార్జిన్ వ్యాపారస్తులకు భరోసా కల్పిస్తున్న సిఐ రాజేష్.



**కావలి మేజర్ న్యూస్** :కావలి పట్టణంలో రోజురోజుకీ పెరిగిపోతున్న ట్రాఫిక్ ట్రాఫిక్ విధానాలను దృష్టిలో ఉంచుకొని అలాగే చుట్టుపక్కల గ్రామాల నుండి టౌన్ కి వచ్చే రైతులు ప్రజలు కూలీలు వలన ట్రాఫిక్ కి అంతరాయం కలుగుతుందని ట్రాఫిక్ వలన ప్రజలు రాకపోకలకు, ద్విచక్ర



వాహనాలు, ఆటోలు, బస్సులు తిరిగే ఈ ప్రదేశంలో అనేక రకాలుగా ఇబ్బందులకు గురవుతున్నారని బుధవారం సాయంకాలం మార్జిన్ వ్యాపారస్తులతో ట్రాఫిక్ సమస్యలపై కావలి వన్ టౌన్ సిఐ రాజేష్ వివరించాడు. అలాగే మార్జిన్లో వ్యాపారం చేసుకునే వ్యాపారస్తులు ఎవ్వరు కూడా భయపడాల్సిన అవసరం లేదని ప్రతి ఒక్కరూ వ్యాపారం చేసుకోవచ్చని భరోసాకలిపించారు. అయితే మీ దగ్గరకు వచ్చిన కొనుగోలు దానికి దారుని వలన ఆ ప్రదేశం ఇబ్బందికరంగా లేకుండా చూసుకోవాలిసి బాధ్యత మీదే అని, అలాగే పెద్ద షాపులు ట్రంక్ రోడ్ లో ఉన్నవారు క్రమబద్ధీకరించుకోవాలని ఎక్కడ కూడా ట్రాఫిక్ అంతరాయం లేకుండా హెూర్డింగులు, బోర్డులు, ఫ్లెక్సీలు వాటిని వీలైనంతవరకు తొలగించాలని లేనిపక్షంలోమునిసిపల్ సిబ్బందితో తొలగిస్తామని తెలిపారు. అంతేకాకుండా కావలి పట్టణ ప్రజలకు ముఖ్యంగా తెలుపుట ఏమనగా ఎవరైనా సరే వ్యాపారస్తులు ట్రాఫిక్ కి అంతరాయం కలిగించినా, ఇబ్బందికరంగా ప్రవర్తించిన శాఖాపరమైన చర్యలు తీసుకుంటామనితెలిపారు. అందరూ ప్రశాంతంగా ఉండాలని పోలీసుల తో ప్రజలు, వ్యాపారస్తులు, ద్విచక్ర వాహన దారులు ప్రయాణికులు కూడా సహకరించాలని కోరారు